ప్రజాశక్తి

గురువారం 15 డిసెంబర్ 2022 | 5 | శ్రీ సత్యసాయి

బొమ్మనహాల్ మండలం దేవగిరి మండలంలో నేలకొరిగిన చెరుకు పంట

రైతు కష్టం.. వర్షార్పణం...!

- అధిక వర్షాలతో అపార నష్టం
- పంటలపై తీవ్ర ప్రభావం
- తెగుళ్లతోనూ తగ్గిన దిగుబడులు
- నష్టాల ఊబిలో అన్నదాతలు

నిత్యం కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది అధిక వర్షాలు ముంచేస్తున్నాయి. ఎప్పుడూ వర్షం కోసం ఆకాశం వైపు ఎదురు చూసే వారు. ఈసారి మాత్రం సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి. వర్షాలు పడుతున్నాయన్న ఆనందం అన్నదాతల కళ్లలో కన్పించడం లేదు. ఎడతెరిపిలేకుండా పడుతున్న వర్షాలు పంటలను నాశనం చేస్తూ రైతులకు నష్టాలను మిగులుస్తున్నాయి. పంటల దిగుబడులపై తీవ్ర ప్రభావన్ని చూపుతున్నాయి. చేతకొచ్చిన పంటలు వర్షం దెబ్బకు నేలవాలుతున్నాయి. గత వారం రోజులుగా తుపాన్ దెబ్బకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పంటలు దెబ్బతిని రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి.

మాండూస్ తుపాను దెబ్బకు బొమ్మనహాల్ మండలం కొలగనహల్లి గ్రామంలో నేలకొరిగిన వరిపంట

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతంతో పోలిస్తే ఈ ఏడాది వర్షాలు బాగానే కురిశాయి. సాధారణంగా అక్టోబర్ వరకే జిల్లాలో వర్షాలు పడేవి. ఆ తరువాత వర్షం పెద్దగా పడేది కాదు. మాండూస్ ప్రభావంతో డిసెంబరులోనూ వర్షాలు పడ్డాయి. గత నాలుగు రోజులుగా దాదాపు అన్ని మండలాల్లో జడివాన పట్టుకున్ని చినుకులు పడుతూనే ఉన్నాయి. ఖరీఫ్ పంటలు నూర్పిడి జరుగుతున్న సమయంలో వస్తున్న వర్షాలతో రైతుకు అపార నష్టాన్నే కలిగిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 16 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 10 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగవగా, తక్కిన ఇతర పంటలు సాగయ్యాయి. వేరుశనగ ఇప్పటికే నూర్పిడి పూర్తయ్యింది. ఇప్పుడు పడుతున్న వర్షాలు వరి, పత్తి, మిరప, కంది పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరి పంట కోత దశకు వచ్చింది. 62 వేల ఎకరాల్లో వరి పంట సాగైంది. అది ఇప్పుడు నూర్పిడులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఎడతెరిపిలేకుండా పడుతున్న వర్షాలతో పొలంలోనే మొలకెత్తే పరిస్థితి నెలకొంది. కందిపంట 2.39 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇది కూడా కాపు దశకు వచ్చింది. వరుసగా పడుతున్న వర్షాలతో కందిపంట చెట్టుపైనే మొలకెత్తుతోంది. కంది కాయలు నల్లగా మారుతున్నాయి. పత్తి ఇప్పటికే పూర్తిగా దెబ్బతింది. రెండు లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. గతంలో ఎన్నడూలేనంతగా ఈ పంటలు సాగయ్యాయి. అక్టోబరు నుంచి పడుతున్న వర్షాలతో దిగుబడిపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీని వల్ల నష్టం జరిగిందని ఇప్పటికే వ్యవసాయ శాస్త్రవేత్తలు సైతం గుర్తించారు. ప్రభుత్వానికి నివేదికలూ అందజేశారు. 70 వేల ఎకరాల్లో మిరప పంట సాగైంది. దీనికి నల్లి తెగుళ్లు పట్టి పడిస్తోంది. ఈ రకంగానూ రైతుకు నష్టం వాటిల్లింది.

మాండూస్‌తో వెయ్యి ఎకరాల్లో పంటనష్టం

మాండూస్ తుపాన్‌తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెయ్యి ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనాలు రూపొందించారు. ఇందులో అధికంగా వరి పంటే ఉంది. ఎనిమిది మండలాల్లో ఎక్కువగా పంటనష్టం జరిగినట్టు గుర్తించారు. ఏడు మండలాల్లో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. 25 ఎకరాల్లో దెబ్బతిన్నట్టు అంచనా వేశారు. ఇవి ప్రాథమిక అంచనాలు. ఇంకా పూర్తి స్థాయి అంచనాల్లో ఏ మేరకు నష్టం వస్తుందో చూడాల్సి ఉంది. ఇవి వర్షాలతో దెబ్బతిన్న పంటలు మాత్రమే. తెగుళ్ల అధికమై దిగుబడులు నష్టం జరిగిన అంచనాలు ఇందులో ఉండవు. వీటిని లెక్కగడితే పంటనష్టం ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

42 శాతం అధికం

రెండు జిల్లాల పరిధిలో 42 శాతం అధికంగా వర్షాలు పడ్డాయి. అనంతపురం జిల్లా పరిధిలో సాధారణ వర్షపాతం 455 మిల్లీమీటర్లు అయితే 647 మిల్లీమీటర్లు నమోదయ్యింది. సాధారణం కంటే 42 శాతం అధికంగా పడింది. ఇక సత్యసాయి జిల్లా పరిధిలో 525.8 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతానికిగానూ 787.6 మిల్లీమీటర్లు నమోదయ్యింది. రెండు జిల్లాల పరిధిలోనూ ఈ ఏడాది వర్షాపాతం సాధారణంగా ఎక్కువగా నమోదయ్యింది. ఇందులో అనంతపురం జిల్లా పరిధిలో ఒక్క డిసెంబరు మాసంలో సాధారణ వర్షపాతం 6.7 మిల్లీమీటర్లు అయితే 32.4 మిల్లీమీటర్లు నమోదయింది. అంటే సాధారణం కంటే 383.4 శాతం అధికంగా నమోదవడం గమనార్హం.

అనంతపురం మన్నీల గ్రామంలో వర్షం దెబ్బకు నల్లగామారి మొలకలు వచ్చిన కందికాయలు

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు

ఇసుక కొరత రానివ్వకండి

కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ బసంత్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం నాడు-నేడు, గృహ నిర్మాణ పనులకు ఇసుక సరఫరా చేయాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకొని పనులు వేగవంతంగా జరిపించాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ఇసుక సిద్ధంగా ఉంచాలని కమిషనర్లను ఆదేశించారు. హిందూపురం మండలం తూముకుంట గ్రామం వద్ద పెన్నా నదిలో 3.590 హెక్టార్లలో ఓపెన్ ఇసుక రీచ్‌కు, పరిగి గ్రామం వద్ద సర్వే నెంబర్ 566 లో 2.6 హెక్టార్లలో ఓపెన్ రౌండ్ రీచ్‌కు, కోడిగిన హళ్లి గ్రామం వద్ద సర్వేనెంబర్ 2లో 3.9 హెక్టార్లలో ఒకరీచ్ ఏర్పాటుకు కమిటీ సమావేశంలో అనుమతులు జారీ చేసింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రామకష్ణ ప్రసాద్, మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ పాపారావు, జిల్లా డిపిఒ విజయ్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ శంకర రావు, ఐబి డివిజన్ ఇఇ ప్రతాప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, భూగర్భ జలవనరులశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శివశంకర్, జేపీ కంపెనీ ప్రతినిధి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య బోధన అందించాలి : కలెక్టర్

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాబోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో విద్యా బోధనలో విలువలు అనుసంధానం పై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రశాంతి నిలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రశాంతి నిలయం అత్యంత లౌకిక ప్రవేశమన్నారు. సాయి విద్యాసంస్థల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఈ శిక్షణ వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విలువలతో కూడిన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు ఉపయోగపడుతుందన్నారు. సత్యసాయి లోగో అన్ని మతాలకు ప్రతిబింబంగా ఉంటుందన్నారు. సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ మాట్లాడుతూ పిల్లల్లో పరివర్తన తీసుకురావడానికి ఆరు దశాబ్దాల క్రితమే సత్యసాయి బాలవికాస్‌ను ప్రారంభించారన్నారు. పిల్లల భవిష్యత్తు విలువలు ఎంత ముఖ్యమో బాబాకు తెలుసని, ఈరోజు ప్రభుత్వం కూడా విలువలతో కూడిన విద్యను అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామన్నారు. అనంతరం విద్యా బోధనలు విలువల అనుసంధానంపై వివిధ కరదీపికలను కలెక్టర్, ఆర్‌జె.రత్నాకర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు శశి పాల్, శకుంతల పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న విసి రంగజనార్ధన

గ్రూపు అభ్యసనతో విజ్ఞానం

జెఎన్‌టియు విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

ఒంటరిగా కాకుండా గ్రూపు అభ్యసన చేయడం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన పేర్కొన్నారు. బుధవారం నాడు అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థుల పరిచయ కార్యాక్రమాన్ని ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసితో పాటు అనంతపురం దిశ డీఎస్పీ ఎ.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య ఎంతో కీలకం అయినదన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాల మీద పరిశోధనలు చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒంటరిగా చదుకోవడం కంటే గ్రూపులుగా కలసి చదుకోవడం వల్ల కొత్త విషయాలు ఎక్కువ తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించేందుకు ముందుకు సాగాలన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి, చెడులను గుర్తించి సరైన మార్గంలో ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ పరీక్షల విభాగం ఆచార్యులు ఇ.కేశవ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ఆర్.భవాని, ప్రోగ్రాం సూపరింటెండెంట్ కోఆర్డినేటర్, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి జోజిరెడ్డి విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఒటిపిఆర్ఐ ప్రాంగణ నియామకాల్లో 22 మంది ఎంపిక

అనంతపురం జెఎన్‌టియు అనుబంధ ఓటీపీఆర్ఐ కళాశాలలో బుధవారం నాడు ఉద్యోగ ప్రాంగణ నియామకాలను నిర్వహించారు. ఇందులో 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు ఓటీపీఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులను డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోపినాథ్ అభినందించారు.

వైసిపి నాయకులకు పోలీసుల బెదిరింపులు

ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే అంటున్న అసమ్మతినేతలు

పోలీసుస్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి మడకశిర

స్థానిక ఎమ్మెల్యేపై అసమ్మతిగా ఉన్న వైసిపి నాయకులను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి బెదిరించడంపై పలువురు అధికారపార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి నర్సెగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి స్థానిక పోలీసుస్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అవలంభిస్తున్న వైఖరి, స్థానిక పరిస్థితులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళతామని అసమ్మతి నేతలు ప్రకటించిన నేపథ్యంలో ఇదే జరిగితే తన పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందన్న భయంతో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పోలీసుల ద్వారా అసమ్మతి నేతలను స్టేషన్‌కు పిలిపించి భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. మాజీ సర్పంచ్ కల్లుమరి శ్రీరాములు, ఆగలి ఎంపీపీ భర్త కామరాజు, రొళ్ల మండలం ఎంపిపి భర్త విజయరంగే గౌడ్‌తో పాటు మండల పరిధిలోని కీలక నాయకులను స్టేషన్‌కు పిలిపించి సభ వివాదాస్పదం కాకుండా చూడాలని ఎలాంటి గొడవలు జరిగినా అందుకు మీరే బాధ్యులు అవుతారని పోలీసులు హెచ్చరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నియోజకవర్గ పర్యటనకు వస్తుంటే ఆ సభను విజయవంతం చేయడానికి తాము ప్రయత్నిస్తుంటే తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే తీరు వల్ల నియోజకవర్గంలో పార్టీ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యకర్తల్ని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ అసమ్మతిని అసరాగా చేసుకుని ఎమ్మెల్యే అనుచరులే గొడవలు సృష్టించవచ్చు కదా అని పోలీసులను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగే గౌడు తన స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, రాజేష్ మాట్లాడారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళతామని వారు చెప్పారు. అయితే అసమ్మతి నాయకులు గళం విప్పకుండా స్థానిక పోలీసుల ద్వారా వారిని బెదిరించే చర్యలకు ఎమ్మెల్యే పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జగనన్న ముద్దు ఎమ్మెల్యే తిప్పేస్వామి వద్దు అన్న నినాదాలతో ప్రజల వద్దకు వెళ్తామని వారు ఈసందర్భంగా పేర్కొన్నారు.

వేతనాలు ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

నాలుగు నెలలుగా తమకు వేతనాలు ఇవ్వలేదని ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని మీటర్స్ రీడర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇప్పించండి ట్రాన్స్‌కో ఎఎఒకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిబిమీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న తమకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. నాలుగు నెలలుగా బిల్లింగ్ పూర్తి చేసిన ఇంతవరకు సబ్ కాంట్రాక్టర్ తమకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇలా అయితే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కిరణ్ కుమార్, దస్తగిరి, ఆదర్శకుమార్, శివానంద, కొండయ్య, బాలశివ, రామాంజినేయులు, గురునాథ్. అశ్వర్థనారాయణ, నాగరాజు, క్రాంతికుమార్, కేశవ, హరినాథ్ రెడ్డి, రమేశ్ బాబు, రహిమాన్ పాల్గొన్నారు.

'పురం'ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం

ప్రజాశక్తి-హిందూపురం

అవగాహన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం పురపాలక సంఘంలో వంద శాతం క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పేర్కొన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలక సంఘంలో 19వ వార్డులో క్లాప్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో నాలుగు ప్రాంతాలలో చెత్త సేకరణతో సేకరించిన చెత్తను సిగ్రీయోషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రజలందరు చెత్త వాహనాలకు చెత్తను అందించాలన్నారు. పురపాలక సంఘంలో రోజుకు 45టన్నులు తడి చెత్త, 15టన్నులు పొడి చెత్త సేకరణ జరుగుతుందని చెప్పారు. సేకరించే తడి చెత్తలో కనీసం 10శాతం అయిన వారి ఇండ్ల వద్దే ఎరువులు తయారు చేయారు చేసి, దానిని ఇండ్ల వద్ద పెంచే మొక్కలకు వాడాలన్నారు. రోజుకు 100 కేజీల చెత్త లభ్యమయ్యే ప్రదేశాల్లో ఆన్‌సైడ్ కంపోస్టింగ్, వింగో కంపోస్టింగ్ ఏర్పాటు చేసుకుని అక్కడే ఎరువులను తయారు చేసి, రైతులకు ఇస్తే వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఇచ్చిన బిన్‌లను ప్రతి ఒక్కరు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అలా ప్రకటించారు .. అంతలోనే రద్దన్నారు...!

చిలమత్తూరు : ఆశా వర్కర్ల నియామకాలను ప్రకటించిన అధికారులు అంతలోనే ఆ ప్రకటన రద్దు చేశామని ప్రకటించారు. నియామకాలను ప్రకటించిన కొద్ది సేపటికే దీనికి రాజకీయ రంగు అలముకుంది. అందుకు సంబందించిన వివరాలు... మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 4 ఆశావర్కర్ల పోస్టుల భర్తీకి బుధవారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూల అనంతరం మూడు పోస్టులకు సంబందించి పేర్లను మండల వైద్యాధికారి రామక్రిష్ణ ప్రకటిస్తూ సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. ఇంతలోనే పాలేపల్లి కి చెందిన పోస్టు భర్తీ పెండింగ్ పెట్టడం వెనుక రాజకీయ కోణం ఉందని మొరసల పల్లి పంచాయతీ ఉపసర్పంచి ధనుంజయరెడ్డి మరికొంతమంది ఎంపిటీసిల భర్తలు హరి, నాగరాజు, వార్డు మెంబర్ చౌడప్ప, వైసిపి నాయకులు కులశేఖర్ రెడ్డి తదితరులు మండల వైద్యాధికారి రామకృష్ణను నిలదీశారు. ఇదేమాదిరి మిగిలిన మూడు పోస్టుల భర్తీని కూడా వాయిదా వేయాలని ఆందోళన చేశారు. దీంతో మండల వైద్యాధికారి రామక్రిష్ణ ప్రకటించిన పోస్టల నియామకాలను వాయిదా వేస్తూ రేపటి రోజున ప్రకటిస్తామని వెల్లడించారు.

డాక్టర్‌ను నిలదీస్తున్న వైసిపి నాయకులు

తడిసిన వరిధాన్యాన్ని చూపుతున్న రైతులు

తడిసిన వరి.. ఆందోళనలో రైతులు

తలుపుల : మండూస్ తుఫాను ప్రభావంతో తలుపుల మండలంలోని పలు గ్రామాల్లో పంటలు తడిసిపోయాయి. గుండువారిపల్లి పంచాయతీ ఎరిపల్లి గ్రామంలో 150 బస్తాలు వరిధాన్యం తడిసిపోయింది. చేతికొచ్చిన పంట కసుల ముందే నాశనం అవడంతో రైతులు రమణ, గురునాథ్, గంగన్న లబోదిబోమంటున్నారు. సంబంధించి అధికారులు స్పందించి గ్రామంలో పరిశీలించి నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

విగ్రహప్రతిష్టాపన

ఓబుల దేవర చెరువు: మండల పరిధిలోని వీరప్ప గారి పల్లి నాయనా కోట గ్రామంలో గంగమ్మ విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రూ 30వేలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, ఆదినారాయణ, రాజారెడ్డి, అంజినప్ప, జాకీర్ అహ్మద్, జయచంద్రారెడ్డి, గంగాద్రి, కొండే ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సున్నంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలోని సున్నంపల్లి వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించేలా చర్యలు చేపట్టాలని సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నంపల్లి వద్ద ఉన్న బ్రిడ్జి తెగిపోయి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటివరకు పాలకులు అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ మేరకు నాయకులు బుధవారం వంతెన వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలపతి నాయుడు, సుధాకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్వ్యూలు

లేపాక్షి : ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఇంటర్వ్యూలు బుధవారం ముగిసాయి. సోమిరెడ్డిపల్లి, ఓబుళాపురం, కొండూరు గ్రామాలకు సంబంధించి ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ఆయా గ్రామాల సర్పంచిల అధ్యక్షతన డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఓబుళాపురం గ్రామానికి రాధమ్మ, సోమిరెడ్డి పల్లికి నాగమణి, కొండూరు గ్రామానికి లలితని నియమించినట్లు కమిటీ సభ్యులు, అధికారులు తెలిపారు.

హిందూపురం : పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో ఖాళీగా వున్న ఆశా కార్యకర్తపోస్టుకు బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య, డిపిఎం. డాక్టర్ కుళ్లాయప్ప నాయక్, డాక్టర్. పద్మజ, డాక్టర్ ఆనంద్ బాబు తదితరులు స్థానిక పిపియూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 16 మంది దరఖాస్తు చేసుకొనగా 14 మంది ఇంటర్వ్యూలకు హాజరైయ్యారని పిపియూనిట్ వైద్యాధికారిణి డాక్టర్. పద్మజ తెలిపారు.

గ్రామాభివృద్ధిపై శిక్షణ

గుడిబండ : గ్రామపంచాయతీల అభివృద్ధికోసం ప్రణాళిక తయారీకి సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై ప్రణాళిక తయారీ విధానాన్ని ఈసందర్భంగా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ సునీత, ఎంపీడీవో రామారావు, ఇఒఆర్డి నాగరాజు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక జీవనజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని సర్పంచులకు, ఎంపిటిసిలకు, వివిధ శాఖల అధికారులకు గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామా నాయక్, ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

కొత్తచెరువు : తహశీల్దార్ కార్యాలయాన్ని వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులకు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ ఆదేశించారు. ఈ మేరకు ఆమె బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారికి సేవలందించాలన్నారు. అర్హులైన వారిని మాత్రమే భూ పంపిణీకి ఎంపిక చేయాలన్నారు ధర్మవరం రోడ్డులో ల్యాండ్ కన్వర్షన్‌కు వచ్చిన దరఖాస్తు దృష్ట్యా ఆర్డీవో ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, వీఆర్వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభ

లేపాక్షి : ఉపాధి హామీ పనుల గుర్తింపునకు మండలం పరిధిలో ని కంచిసముద్రం పంచాయతీ కేంద్రంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి పంచాయతీ పరిధిలో కల్పించవలసిన పనులకు ప్రణాళిక రూపొందించడానికి గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ రషీద్, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, విఆర్ఒ గంగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

7న విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ధర్మవరం టౌన్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈనెల 17న స్థానిక ఎన్జీవో హోంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎ.చలపతి, కార్యదర్శి నర్సిరెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు లక్ష్మయ్య, ప్రభాకర్, వెంకటరామిరెడ్డి, చెన్నారెడ్డి, నరసింహులు, శ్రీరామిరెడ్డి, కుళ్లాయప్పలకు ఈసందర్భంగా సన్మానం చేయనున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని చెప్పారు.

లేపాక్షికి యూనిస్కో శాశ్వత గుర్తింపుపై సదస్సు

లేపాక్షి : లేపాక్షికి యునెస్కో శాశ్వత గుర్తింపుపై బుధవారం సదస్సు నిర్వహించారు. మండల కేంద్రం లోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ చరిత్ర కారుడు మైనస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ వైభవం, యూనిస్కో శాశ్వత గుర్తింపు ఆవశ్యకత పై రెండు రోజులు పాటు ఇండియా టూరిజంమరియు పర్యాటక మంత్రిత్వ శాఖ హైదరాబాద్ వారి సౌజన్యం తో జాతీయ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా లేపాక్షి ఆలయ చరిత్ర ను తెలిపే చిత్రరూపకాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన చరిత్ర కారులతో పాటు కర్నాటక నుండి వచ్చిన వక్తలు పాల్గొని లేపాక్షికి ప్రపంచ స్థాయి లో గుర్తింపు తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ పూర్వ పర్యాటక అధ్యక్షులు ఆంజనేయరెడ్డి, కాకతీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ విజయ్ బాబు, సహాయ సంచాలకులు ఇండియా టూరిజం హైదరాబాద్ శంకర్ రెడ్డి, విద్యార్థులు, వక్తలు, చరిత్ర కారులు పాల్గొన్నారు

విద్యార్థుల కళారూపకం

వైసిపికి చరమగీతం పాడుదాం : టిడిపి

అమరా పురం : వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నాయకులు, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి అన్నారు. మండల పరిధిలోని బంగారుపాళ్యం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరింకారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వీరపసముద్రం గణేష్, నాయకులు శివ రుద్రప్ప, కృష్ణమూర్తి, జయరాం, నాగరాజు, శకునప్ప, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండల పరిధిలోని ముత్తుకూరు పంచాయతీ మద్దనకుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వైసిపి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నాయకులు లక్ష్మీ నరసప్ప, భీమరాజు, బసవరాజు, నారాయణప్ప, రమేష్ చౌకత్ అలీ, నరసింహస్వామి, బూత్ కన్వీనర్ హనుమంతరాయ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రాష్ట్రంలో కదిరి పట్టణంలో ఏ రోడ్డు చూసినా గుంతలే కనిపిస్తున్నాయని ఇక్కడ అభివృద్ధి ఎక్కడ అని టిడిపి నాయకులు ఎమ్మెల్యేని ప్రశ్నించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం 34 వార్డు వివర్స్ కాలనీ లోని

కదిరిలో బురద రోడ్డును చూపుతున్న నాయకులు

గంగిశెట్టి ఈశ్వరయ్య హుస్సేన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ బాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సొంత ప్రయోజనాలు చూసుకుంటున్న ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ప్రజా శ్రేయస్సు కోసం వైసిపిని ఇంటికి సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, రమణా నాయుడు, ఈశ్వరయ్య, శివ, లక్ష్మణ్ నారాయణ, ఖాదర్‌బాషా, విశ్వనాథ్, రాజేంద్ర నాయుడు, శ్రీనివాసులు, ప్రకాష్, సులేమాన్, చందూ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్రాభివృద్ధిని మరచిన వైసిపి రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుందని టీడీపీ నాయకులు విమర్శించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని 5వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఆనే కార్యక్రమంలో టీడీపీనాయకులు పాల్గొన్నారు. ఇంటింటికి

ధర్మవరంలో కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి దేవరకొండ రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాళ్లపల్లిషరీప్, ఐటీడీపీ పట్టణ అధ్యక్షుడు చెలిమిశివరాం, వార్డు కో ఆర్డినేటర్ ప్రభాకర్, మాలతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలుపుల : మండలంలోని సంగటి వారిపల్లి, వడ్డిపల్లి, వేమల గొంది కొట్టాల గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు రామాంజనేయులు, రాజారెడ్డి, శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, గంగరాజు, నాగార్జున బాబు, మల్లికార్జున తదితరులతో పాటు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో ఫైనల్‌కు చేరిన బ్లూ మూన్ విద్యార్థులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఆర్‌డిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ -18 అనంతపురం ఫుట్‌బాల్ లీగ్ పోటీలలో స్థానిక బ్లూమూన్ పాఠశాల విద్యార్థులు ఫైనల్‌కు అర్హత సాధించినట్లు బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ తెలిపారు. తమ విద్యార్థులు ఫైనల్ కు చేరడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యత సాధించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులుతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా క్రీడాకారులతో పాఠశాల ప్రతినిధులు

బాధితుడికి పరామర్శ

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం మల్లయ్య గారి పల్లి కి చెందిన వైసిపి కార్యకర్త రమణా రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి బాధితుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు లింగాల లోకేశ్వర రెడ్డి, తలుపుల మండల కన్వీనర్ శంకర్, యూత్ అధ్యక్షుడు ఉత్తా రెడ్డి, మోహన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, శివానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ఓబుల దేవర చెరువు : ఈనెల 27న పెనుగొండలో జరిగే ఏపీ ఆటో అండ్ వర్కర్స్ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప, మండల అధ్యక్షులు గంగన్న, రమణ కోరారు. ఈ మేరకు వారు మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం స్థానిక ఆటో స్టాండ్ వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, గంగులు, నాగప్ప, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వారిహుండీ ఆదాయం రూ.77లక్షలు

కదిరి టౌన్ : శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ వారి హుండీ ఆదాయం రూ. 77 లక్షలు వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. 63 రోజుల హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా నగదు రూ.77,00,423లు వచ్చినట్లు వారు చెప్పారు. భక్తులు సమర్పించిన బియ్యం బేడలకు వేలం నిర్వహించగా రూ.5,55,000లకు కదిరికి చెందిన విజయకుమార్ దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి పట్టెం గురుప్రసాద్, ఆలయ కమిటీ ఛైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణ, హుండీ పర్యవేక్షణాధికారి నరసింహరాజు, తనిఖీ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హిందూపురం డివిజన్, దేవస్థానం సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కదిరి శాఖ మేనేజర్ చలపతి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది



నూతన ఎంపిపిని సన్మానిస్తున్న నాయకులు

రామగిరి ఇన్‌ఛార్జి ఎంపిపిగా కరెన్న

రామగిరి : రామగిరి ఇన్‌చార్జి ఎంపిపిగా వైఎస్ఎంపిపి కరెన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి రాప్తాడు నియోజకవర్గ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్‌తో పాటు జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గడపగడప'తో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - గాండ్లపెంట

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్ల మీద పల్లి, ఉప్పరవాళ్ళపల్లి, దేవరచెరువు పల్లి తదితర గ్రామాలలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రజాసంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజనప్ప, ఎంపీపీ జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, వైస్ఎంపిపి భారతితో పాటు ఆయా శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

తనకల్లు : అర్హులందరికీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అందజేస్తోందని వైసిపి స్థానిక నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుంటే అది చూసి టిడిపి నాయకులు ఓర్వలేకుండా ఉన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు గంగప్ప నాయుడు, చిదానంద రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, నిజాం, రామ్‌దేశాయ్, జనార్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది పంటకు సంబంధించి పంటకోత ప్రయోగాలను బుధవారం నిర్వహించారు. మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో రైతు నరసింహులు పొలంలో పంట దిగుబడిని అంచనా వేశారు.

కౌన్సిల్ సమావేశంలో సమస్యల ఏకరువు

అధికారులను నిలదీసిన సభ్యులు

కౌన్సిల్‌మీట్‌లో పాల్గొన్న సభ్యులు, అధికారులు

ప్రజాశక్తి.పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. 2023-24 కు సంబంధించి రూ. 7.14 కోట్ల బడ్జెట్ ను కౌన్సిల్ ఆమోదించింది. బుధవారం మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వివిధ అభివృద్ధి పనులకు కేటాయించిన బడ్జెట్‌కు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అనంతరం సమావేశంలో పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం అసహనం వ్యక్తం చేశారు. తాము ప్రతి సమావేశంలో సమస్యలను తెలిపిన అధికారులు పట్టించుకోలేదన్నారు. ప్రజలకు తాము ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ తిప్పన్న మాట్లాడుతూ సాయి నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ పెద్ద కమ్మవారి పల్లికి రహదారి మరమ్మతులు చేయించమని, చెడిపోయిన మోటార్లు మరమ్మత్తు చేయించాలని పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. అధికారులు ప్రతిపక్ష వార్డులలో వివక్ష చూపుతున్నారని విమర్శించారు. కౌన్సిలర్ సాయిగీత మాట్లాడుతూ, వర్షాలకు రహదారులన్నీ గుంతలమయం అయినాయని తెలిపారు. 10 వ వార్డు కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ, వీధి దీపాలు వెలగడం లేదని, చెత్తను ఎత్తడం లేదని ఫలితంగా రోగాలు ప్రబలుతున్నాయని అన్నారు. సూర్య గౌడ్ మాట్లాడుతూ ఆదాయ వనరులు పెరగాలంటే దుకాణాలకు అనుమతి ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఇ స్వాతి, సానిటరీ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిలమత్తూరు : పాదాచారుడిని ద్విచక్రవాహం ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందాడు. కొడికొండ చెక్‌పోస్టు వైపు నుండి హిందూపురం వెలుతున్న ద్విచక్రవాహనం గోశాల సమీపంలో రహదారిపై నడుచుకుంటూ వెలుతున్న పాదచారుడు దేమకేతేపల్లి ఎస్సీ కాలనీ వాసి పెద్ద లక్ష్మయ్య(58)ను వెనుక వైపునుండి ఢీకొంది. ఈ ప్రమదంలో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

గుంతకల్లు : ఎపి, తెలంగాణా రాష్ట్రాలలో రైళ్లలో చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను కర్నూలు రైల్వే పోలీసులు అరెస్టుచేసి వారు వివిధ ప్రాంతాల్లో చోరీ చేసిన రూ.13.33 లక్షల విలువైన 77 మొబైల్ ఫోన్లు, 5 ల్యాప్‌టాప్‌లు, 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు గుంతకల్లు రైల్వే డివిజన్ ఎస్పీ కె.చౌడేశ్వరి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. హైదరాబాదు కూకట్‌పల్లిలో నివాసముంటున్న నంద్యాల నూనెపల్లికి చెందిన గొల్ల సంతోష్, ప్రకాశం జిల్లా బద్వేలు గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణ ఇద్దరూ ఎపి, తెలంగాణా రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రైళ్లలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల నుండి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్ లతోపాటు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడ్డారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కర్నూలు ఐఆర్‌పిఎన్ అశోక్ కుమార్, ఆర్పీ ఎఎస్ఐ జి.సురేష్‌బాబు తమ సిబ్బందితో టీముగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కర్నూలులో ఆ ఇద్దరు నిందితులను అరెస్టు చేశారన్నారు. వారు నంద్యాలలో దాచిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారన్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి రైల్వే కోర్టులో హాజరు పరుస్తామని ఎస్పీ చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిఆర్‌పి డిఎస్‌పి అజీజ్ ఖాన్, కర్నూలు ఐఆర్‌పి అశోక్‌కుమార్, ఆర్‌పి ఎస్ఐ సురేష్ బాబు, గుంతకల్లు ఆర్‌పి సిఐ నగేష్‌బాబు, కర్నూలు రైల్వే హెచ్‌సి కోదండ రాముడు, పిసిలు గఫూర్‌బాషా, రాంగోపాల్, రహమత్ బాషా, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గార్లదిన్నె : కణంపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కణంపల్లి గ్రామానికి చెందిన కుడమల రామకృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పత్తికొండ హోసూరుకు చెందిన భగవంతప్ప ద్విచక్రవాహనంపై అనంతపురం వైపు వస్తూ కణంపల్లి వద్ద కొడమల రామకృష్ణను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని 108లో అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

గుత్తి : అనారోగ్యంతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న ఓ వ్యక్తిని గుత్తి పోలీసులు బుధవారం కాపాడారు. పెద్దవడుగూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన కంబిరెడ్డి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఆ బాధను భరించలేక గుత్తి పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న రైల్వే గేట్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడానికి వెళుతుండగా విధి నిర్వహణలో ఉన్న గేట్‌మెన్ డయల్ 100కి ఫోన్ చేశాడు. అప్రమత్తమైన కానిస్టేబుల్ మారుతి ప్రసాద్, హోంగార్డు రఫీ లు అక్కడికి వెళ్లి అంబిరెడ్డిని రక్షించారు. ప్రాణం చాలా విలువైనదని ఆత్మహత్య చేసుకోరాదని ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి అతన్ని అప్పగించారు. ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడిన గేట్‌మెన్, కానిస్టేబులు, హెూంగార్డును పలువురు అభినందించారు.

మోటార్ల కేబుల్ వైర్ చోరీ

పుట్లూరు : పుట్లూరు మండలం మడ్డిపల్లి గ్రామంలో 11 మంది రైతుల వ్యవసాయ తోటల్లోని మోటర్ల కేబుల్ వైరును దుండగులు మంగళవారం రాత్రి చోరీ చేశారు. మడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డికి చెందిన ఏడు మోటర్లకు సంబంధించిన కేబుల్ వైరు, ఇతర నాలుగురు రైతులకు చెందిన మోటర్ల కేబుల్ వైరును చోరీ చేశారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా కడవకల్లు, దోసలేడు, ఓబులాపురం, మడ్డిపల్లి గ్రామాల్లో విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్లను చోరీ చేశారు. వరుస సంఘటనలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. దుండగులను గుర్తించి కేబుల్ వైరు రికవరీ చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లచెరువు మండల పరిధిలోని ఘాజీ ఖాన్ పల్లికి చెందిన సుధాకర్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ మృతునికుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని నల్లచెరువు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంజనప్ప, ఎద్దుల అంజనప్ప, చేతుల మీదుగా బాధితులకు అందేలా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదెప్ప, వేమయ్య, వెంకటకృష్ణ, శీనా, గంగులప్ప, వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షుడు నరసింహులు, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆప్తుడికి అంతిమ వీడ్కోలు

మడకశిర : వాల్మీకిసంఘం గౌరవ అధ్యక్షులు, తన సన్నిహితుడు అయిన గంగవరం ఆంజనేయులుకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి అంతిమవీడ్కోలు పలికారు. అనారోగ్యంతో ఆంజనేయులు మృతిచెందిన నేపథ్యంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి అంజనేయులు అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. స్వయంగా పాడెమోసి మృతునితో తనకున్న బంధాన్ని చాటుకున్నాడు.

పాడే మోసిన మాజీ మంత్రి రఘువీరా

పాడె మోస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

కుప్పంలో టిడిపికి ఓటమి ఖాయం : ఎమ్మెల్సీ

హిందూపురం : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు నాయుడుకు కుప్పంలో ఓటమి తప్పదని ఎమ్మెల్సీ ఇక్బాల్ జోస్యం చెప్పారు. హిందూపురం పట్టణంలో రూ.33.50 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అధికారం కోసం బిడ్డనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబు నాయుడిది అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీ మైనార్టీలను పూర్తిగా విస్మరించారన్నారు. కనీస అర్హత లేని తనయుడిని ఎమ్మెల్సీగా చేయడంతో పాటు మంత్రిని చేసి రెండు శాఖలు కేటాయించి ప్రజాధనాన్ని అడ్డంగా లూటీ చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేయడంతో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ వైసిపి అభ్యర్థులు విజయ దంక మోగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జిబివుల్లా, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అమడగూరు : మండల పరిధిలోని జౌకల కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణి చేశారు.జౌకల కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి,ఉపాధ్యాయులు రాజేష్ ,వెంకట్ రాముడు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.